RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 434 మంగళవారం 13 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## వాణిజ్యాన్ని ఉపయోగించి యుద్ధాన్ని నివారించా

అణుయుద్ధం జరిగితే లక్షల మంది ప్రాణాలు పోయేవి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

వాణిజ్యాన్ని ఉపయోగించి భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని నివారించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. అనేక అణ్వాయుధాలను కలిగి ఉన్న రెండు దేశాల మధ్య ప్రమాదకర పోరాటం జరుగుతున్న సమయంలో అమెరికా యంత్రాంగం జోక్యం చేసుకుని యుద్ధాన్ని నివారించిందని ట్రంప్ వివరించారు.

2



# ఉగ్రవాదులకు చావుదెబ్బ



**పాక్ న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్స్‌కు భయపడేది లేదు**

‘ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని దెబ్బ’

‘రక్షణ దళాల ధైర్యసాహసాలు దేశానికే తలమానికం’

**జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ**

**గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని చూస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్స్‌కు భయపడేది లేదనన్నారు. భారత రక్షణదళాలు చూపిన ధైర్యసాహసాలు దేశానికి తలమానికమని చెప్పిన మోదీ వారికి సెల్యూట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు.**

ఢిల్లీ: ‘పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ చంపారు. కుటుంబసభ్యుల ముందే దారుణంగా కాల్చి చంపారు. పహల్గాం ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించిపోయింది. పౌరులు, పార్టీలు అన్ని ఒక్కతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచేసిన వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్ర దాడులకు ఎలాంటి ప్రతిస్పందన ఉంటుందో ఏడో తేదీ రాత్రి భారత్ చూపించింది. నిఘావర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణదళాలు చూపిన ధైర్యసాహసాలు దేశానికి తలమానికం’ అని నరేంద్ర మోదీ అన్నారు. ‘పాక్ గర్వంగా చెప్పుకునే మిసైళ్లు, రక్షణ వ్యవస్థలను భారత్ నిర్వీర్యం చేసింది. వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో మన మిస్సైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధవిమానాలు గాలిలోకి ఎగరలేని స్థితిని కల్పించింది. దాయాది మళ్లీ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా భారత్ బుద్ధిచెప్పింది. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల

మిగతా 2లో

## బుద్ధవనంలో సుందరీమణుల ధ్యానం



2

## హోరా హోరీగా కాల్పులు

బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులుమృతి

2



## అగ్రరాజ్యం ప్రమేయం నిజమేనా

ట్రంప్ జోక్యంపై క్లారిటీ ఇవ్వండి..

భారత్ విదేశీ విధానం మార్పులు జరిగాయా...

సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించారా ?

కేంద్రాన్ని డిమాండ్ చేసిన కాంగ్రెస్

2



## వేల కోట్ల రుణాలకు సర్కార్ భారీ స్కెచ్

టీజీఐఐసీ పబ్లిక్ లిమిటెడ్‌గా మార్పు

1.75 లక్షల ఎకరాలు తాకట్టుకు సర్కార్ కుట్ర

ఏప్రిల్ 15నే రహస్యంగా జీవో జారీ

1.80 లక్షల కోట్ల అప్పు తెచ్చి ఏం చేశారు ?

బడా కాంట్రాక్టర్ల జేబులు నింపడే సీఎం పని

ముఖ్యమంత్రికే 20శాతం కమీషన్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2



## రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

రాష్ట్రాభివృద్ధికి అందరి సహకారం అవసరం

ప్రతి ఒక్కరూ బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలి

హైదరాబాద్ అంతర్జాతీయ ప్రాముఖ్యత పెరిగింది

విశ్వసుందరి పోటీలకు నగరం ఆతిథ్యమిస్తోంది: సీఎం రేవంత్ రెడ్డి



ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతో పాటే సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని సమతుల్యం చేసుకుంటూ సమగ్రమైన సమ్మిళితమైన అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. “తెలంగాణ రైజింగ్” అనే ఆలోచనలో ఈ దార్శనికత ఇమిడి ఉందని అన్నారు. నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన ఫెసిలిటీ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

2

## రెండు రోజులు భారీ వర్షాలు

గంటకు 40-50 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలతో కూడిన వర్షాలు

రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రత నమోదు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

2



## హోరా హోరీగా కాల్పులు

**రాయ్‌పూర్, మే 12**
ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సోమవారం జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో బీజాపూర్ అటవీ ప్రాంతంలో పోలీసులతోపాటు భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలు తారసపడడంతో.. మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. దీంతో భద్రతా బలగాలు సైతం వెంటనే స్పందించి కాల్పులు ప్రారంభించాయి. దీంతో ఇరు వైపులా కొన్ని గంటల పాటు హోరా హోరీగా కాల్పులు జరిగాయి. అనంతరం మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. దాంతో భద్రతా బలగాలు పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టాయి. అందులోభాగంగా ఆ ప్రాంతంలో 20 మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు కనుగోన్నాయి. అయితే పలువురు మావోయిస్టులు పారిపోయినట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ఆ క్రమంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని గడ్చిరోలి జిల్లాలో మవోయిస్టులకు చెందిన ఆయుధాలను పోలీసులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. ఇంకోవైపు ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్ కౌంటర్‌లో 20 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

## వాణిజ్యాన్ని వినియోగించి యుద్ధాన్ని నివారించా

ఢిల్లీ: "భారత్, పాకిస్తాన్ రెండు దేశాల నాయకత్వాలు దృఢంగా, శక్తిమంతంగా ఉన్నాయని మీకు తెలియజేయడానికి నేను చాలా గర్వపడుతున్నా అన్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వారు వాస్తవ పరిస్థితి తీవ్రతను పూర్తిగా తెలుసుకోవడానికి అర్థం చేసుకోవడానికి జ్ఞానం, ధైర్యాన్ని కలిగి ఉన్నారు. మేం చాలా సాయం చేశాం. వాణిజ్యంతో సాయం చేశాం. మనం కలిసి చాలా వాణిజ్యం చేద్దామని వాళ్లకి చెప్పాను. ఈ ఘర్షణను ఆపండి ఆపండి. మీరు ఆపితేనే మనం వాణిజ్యం చేద్దాం. మీరు ఆపకుంటే మీతో ఎలాంటి వాణిజ్యాన్ని చేయబోమని చెప్పాను. బహుశా ఎవరూ నా మాదిరిగా వాణిజ్యాన్ని ఇలా ఉపయోగించలేదు. తర్వాత వాళ్లు ఆపేస్తామని చెప్పారు. అలాగే చేశారు కూడా. మేం పాకిస్థాన్‌తో చాలా వాణిజ్యాన్ని చేయబోతున్నాం. భారత్‌తోనూ చాలా వాణిజ్యాన్ని చేయబోతున్నాం. ప్రస్తుతం మేం భారత్‌తో చర్చలు జరుపుతున్నాం. పాకిస్థాన్‌తోనూ త్వరలో చర్చలు జరపబోతున్నాం. మేం అణు యుద్ధాన్ని నివారించాం. ప్రమాదకర అణు యుద్ధంగా అది మారి ఉండేదని నేను అనుకుంటున్నాను. లక్షలాది మంది చనిపోయి ఉండేవారు. ఈ విషయంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్, విదేశాంగమంత్రి మార్కోరూబియోలు చాలా కష్టపడ్డారు. అందుకు వారికి కృతజ్ఞతలు చెబుతున్నాను.

## బుద్ధవనంలో ప్రపంచ సుందరీమణుల ధ్యానం

నాగార్జునసాగర్: మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన వివిధ దేశాలకు చెందిన 22 మంది సుందరీమణులు నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ బుద్ధవనంలో పర్యటించారు. వారికి గిరిజన, జానపద నృత్య కళాకారులు ఘనస్వాగతం పలికారు. వారంతా అక్కడి పరిసరాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. బౌద్ధ థీమ్‌పార్క్‌లోని బుద్ధ విగ్రహాల వద్ద జరిగిన ధ్యానం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ పర్యాటక సంస్థ విజయ్ విహార్‌లో కొంతసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం సుందరీమణులంతా ఫొటోషూట్‌లో పాల్గొని సందడి చేశారు. బుద్ధపూర్ణిమ సందర్భంగా వారంతా బుద్ధవన పర్యటనకు వచ్చినట్లు అక్కడి నిర్వాహకులు తెలిపారు. ఇండియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, శ్రీలంక, బంగ్లాదేశ్, కంబోడియా, మయన్మార్, వియత్నాం, జపాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, లెబనాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేసియా, మంగోలియా, నేపాల్, తుర్కియే, చైనా, థాయ్‌లాండ్, ఆర్మేనియా దేశాలకు చెందిన సుందరీమణులు ఇవాళ బుద్ధవనంకు వచ్చిన వారిలో ఉన్నారు

## భారీ వర్షాలు

తెలంగాణలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సోమవారం ప్రకటించింది. సోమవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులు గంటకు 40-50 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.బుధవారం కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులు 50 నుండి 60 కి మీ వేగం కలిగిన ఈదురు గాలులతో కూడిన వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉందని ఒక ప్రకటనలో పేర్కొంది. గత 24 గంటల్లో నికోబార్ దీవుల్లో విస్తృతంగా వర్షపాతం నమోదయ్యిందని, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కూడా నమోదయ్యాయని తెలిపింది. వచ్చే 24 గంటల్లో నికోబార్ దీవుల్లో వర్షపాతం మరింత పెరిగి, విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఇందులో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# అగ్రరాజ్య ప్రమేయం నిజమేనా

**ఢిల్లీ: మే 12 (పీపుల్స్ మోటివేషన్):**భారత్-పాకిస్థాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలుపడంతో రెండు దేశాల మధ్య కొనసాగిన ఉద్రిక్తతలకు ప్రస్తుతం తెరపడింది. అయితే తన మధ్యవర్తిత్వంతోనే కాల్పుల విరమణకు అంగీకారం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కశ్మీర్ అంశంపై అగ్రరాజ్య ప్రమేయం నిజమేనా అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణు గోపాల్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'భారతదేశ విదేశీ విధానంలో ఏమైనా మార్పులు చోటుచేసుకున్నాయా..భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉన్న కశ్మీర్ అంశంపై మధ్యవర్తిత్వానికి మూడో పక్షాన్ని అనుమతించి సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించారా..?' అని వేణుగోపాల్ కేంద్రాన్ని ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయంలో తన జోక్యం ఉందని పేర్కొంటూ ప్రతిరోజూ ప్రకటనలు చేస్తున్నారని, వీటిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ అంశాలపై చర్చించడానికి పార్లమెంటును అత్యవసరంగా సమావేశపరచాలని ప్రధాని మోదీని ఇప్పటికే కోరామని చెప్పారు. ఇది పరిస్థితిని అంచనా వేయడానికే తప్ప ఒకరిని నిందించడానికి కాదని, ఏమైనా తప్పులు జరిగిఉంటే అవి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు.కాగా, భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. దీనికి ముందు తమ మధ్యవర్తిత్వంతోనే ఇది జరిగిందంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. దాంతో కాల్పుల విరమణలో అమెరికా పాత్రపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ విషయంపై ప్రధానికి వేర్వేరుగా లేఖలు కూడా రాశారు. ఈ అంశాలపై తక్షణం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలని వారు కోరారు.

## రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్: తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను ప్రపంచంలోని అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళికలను ఈ వేదిక అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దడంలో, తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం ముందు చాటడానికి ప్రతి ఒక్కరి సహకారం కావాలని, హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని కోరారు. "హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల హబ్ గా మారిందన్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, -రెడీ డేటా సెంటర్లలో ప్రముఖంగా నిలుస్తోంది. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి గ్లోబల్ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించారని తెలిపారు. హైదరాబాద్ అంతర్జాతీయ ప్రాముఖ్యత పెరిగింది. ప్రస్తుతం మిస్ వరల్డ్ పోటీలకు ఈ నగరం ఆతిథ్యమిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ ఈవెంట్లు హైదరాబాద్‌లో నిర్వహిస్తామన్నారు. తెలంగాణ అనేక కీలక రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం పోలీసింగ్ లోగానీ, చట్టాలను సరిగా అమలు చేయడంలోగానీ, ద్రవ్యోల్బణ నియంత్రణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పన, పన్నుల వసూళ్లలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింద తెలిపారుస్వయం సహాయ సంఘాల ద్వారా 66 లక్షల మందికి పైగా మహిళలకు సాధికారత కల్పిస్తూ, దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఫండింగ్ మరియు మెంటరింగ్ కార్యక్రమాన్ని తెలంగాణ అమలు చేస్తోందన్నారు. రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా వేలాది యువతకు వ్యాపార, స్వయం ఉపాధి రంగాల్లో మద్దతు అందిస్తున్నామని. అలాగే, సమానత్వం దిశగా కీలక అడుగు వేసిన తెలంగాణ, ట్రాన్స్‌జెండర్ వాలంటీర్లను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ బృందంలో చేర్చిన మొదటి రాష్ట్రంగా నిలిచిందన్నారు. తెలంగాణలో మౌలిక సదుపాయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం డ్రైపోర్టును ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రతీర పోర్టుకు అనుసంధానం చేయనున్నాం. భారతదేశంలోనే అత్యంత శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ సమీపంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణాన్ని చేపట్టాం. ఇందులో ప్రత్యేకంగా ఏఐ సిటీ' కూడా ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించడం వంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం. 2023 డిసెంబర్ నుండి ఇప్పటివరకు తెలంగాణ 3 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, దాదాపు 1 లక్షకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించాం. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లో పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశాల ద్వారా పెట్టుబడుల ఆకర్షణలో భారతదేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ నిలిచింది. దావోస్ సమావేశంలోనే 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు లభించాయి." అని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సోనాటా సాఫ్ట్‌వేర్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సమీర్ ధీర్ తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.'

# 1.75 లక్షల ఎకరాలు కుదువ పెట్టే కుట్ర

హైదరాబాద్ మే12 : కేసీఆర్ హయాంలో పరిశ్రమల ఏర్పాటు కోసం సిద్ధం చేసిన 1.75 లక్షల ఎకరాల భూములను కాంగ్రెస్ సర్కారు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువ పెట్టేందుకు కుట్రలు చేస్తున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆమె మీడితో మాట్లాడారు. ప్రైవేట్ కంపెనీ అయిన టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ గత ఏప్రిల్ 15న జీవో నంబర్ 24ను దొడ్డిదారిన జారీ చేసి రుణం తెచ్చేందుకు స్కెచ్ వేసిందని నిప్పులు చెరిగారు. 'నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పబ్లిక్ డొమైన్‌లో ఉంచాల్సిన ఉత్తర్వులను దాచిపెట్టడం ఎందుకు? విలువైన భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? ఏదైనా పరిస్థితుల్లో నష్టం వస్తే భూముల పరిస్థితి ఏమిటి? మన పిల్లల భవిష్యత్తును పణంగా పెట్టడం ఎందుకు?.. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాలను కుదవబెట్టి తీసుకొచ్చిన రూ. 10 వేల కోట్లను ఏ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారు? ఏపథకం అమలుకు వెచ్చించారు? ' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. నిర్దిష్టమైన ఆధారాలతో తాను చేస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఒకవేళ తన ఆరోపణలు తప్పని భావిస్తే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారని దివాలాకోరు మాటలు మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, 17 నెలల్లో రూ. 1.80 లక్షల కోట్ల అప్పు ఎందుకు తెచ్చారని కవిత ప్రశ్నించారు. తెచ్చిన రుణాల్లో కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే అప్పులు చెల్లించారని, మిగిలిన లక్ష కోట్లతో బడా కాంట్రాక్టర్ల జేబులు నింపారని ఆరోపించారు. ఇం దులో సీఎం రేవంత్‌రెడ్డి 20శాతం కమీషన్ కింద అంటే రూ. 20 వేల కోట్లను దిగమింగారని ధ్వజమెత్తారు. ఇందుకు సంబంధించి తన వద్ద అన్ని ఆధారాలూ ఉన్నాయని స్పష్టం చేశారు.రేవంత్ పాలనలో తెలంగాణ ప్రజలను అడుగడుగునా అవమానిస్తున్నారని కవిత మండిపడ్డారు. హెచ్‌సీయూలోని 400 ఎకరాలను అమ్మవద్దని అడ్డుకున్న విద్యార్థులను కొట్టారని, వద్దన్న పర్యావరణ ప్రేమికులను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను ఎగ్గొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని తూర్పారబట్టారు. సీఎం రేవంత్ పాలనను గాలికొదిలి తెలంగాణను సాధించి తెచ్చిన కేసీఆర్‌ను బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి రుజువు చేశారని దెప్పిపొడిచారు.

# ఉగ్రవాదులకు ఊహించని చావుదెబ్బ

ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుంది. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసింది. సాంకేతిక యుద్ధంలో భారత్ పరిణతి, ఆయుధ సంపత్తిని ప్రదర్శించంది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలంగా, శక్తివంతగా ఉన్నాయో చాటింది. ఎంత శక్తిమంతమైనవో చాటింది. పాక్ ఎలాంటి దుస్సాహసానికి తెగబడినా భారత్ చావుదెబ్బ కొడుతుంది'అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.'ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా దెబ్బతీశాం. ఉగ్రవాదులు, వారి సానుభూతిపరులకు భారత్ తానేం చేస్తుందో చెప్పింది. పాతికేళ్లుగా పాక్‌లో విచ్చలవిడిగా ఉగ్రవాదులు తిరుగుతున్నారు. పాక్‌లోని ఉగ్రతండాలను భారత్ ఒక్క దెబ్బతో తుడిచిపెట్టింది. పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న వారిని తుదముట్టించాం. భారత్ దెబ్బకు పాకిస్థాన్ నిరాశా, నిస్పృహల్లో కూరుకుపోయింది. భారత్ దెబ్బతో పాకిస్థాన్ అచేతనావస్థకు చేరుకుంది. ఎటూ పాలుపోని పాక్, భారత్‌లోని జనావాసాలపై దాడికి దిగింది. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. భారత్ ప్రతిచర్యలకు పాకిస్థాన్ బెంబేలెత్తిపోయింది. కాల్పుల విరమణ కోసం పాక్ ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరుగెత్తుకుంటూ వచ్చారు. భారత త్రివిధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయి.ఉగ్రవాదంపై భారత్ వైఖరిని మన ప్రతిచర్యలే స్పష్టం చేశాయి. సర్జికల్ స్ట్రయిక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ మన వైఖరిని స్పష్టం చేశాయి' అని మోదీ అన్నారు.ఇది యుద్ధాల కాలం కాదని, ఉగ్రవాదానిది అంతకన్నా కాదని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకూ భారత్ వెనుకాడదని పేర్కొన్నారు. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ ఉపేక్షించేది లేదని చెప్పారు. పాక్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానుగా తుడిచిపెట్టాలని అన్నారు. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకాకలంలో ఉండవని, అలానే ఉగ్రవాదం, వాణిజ్యం కూడా ఉండవని తెలిపారు. ఉగ్రవాదం, నీటి పంపిణీ రెండూ ఏకాకలంలో ఉండవని పాకిస్థాన్?కు ప్రధాని గట్టిగా హెచ్చరికలు పంపారు.

పాకిస్థాన్‌తో చర్చలు అంటూ జరిగితే పాక్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌పై మాత్రమే ఉండాలని మోదీ తేల్చిచెప్పారు. ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్ తప్ప ఏ అంశంపైనా చర్చలు ఉండవని స్పష్టం చేశారు. పాకిస్థాన్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానుగా తుడిచిపెట్టాలని స్పష్టం చేశారు.

# నిర్ణీత గడువులోగా

## దరఖాస్తులు పరిష్కరించాలి



మనప్రజాప్రతినిధి//రాజన్నజిల్లా,12 :ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా స్పందించారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# గ్రీవెన్స్ డే



మనప్రజాప్రతినిధి రాజన్నజిల్లా తేదీ ,12 ,మే:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# సిపిఐ లో భారీగా చేరికలు




మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ మద్దూరు మండలం నరసయపల్లి గ్రామంలో సిపిఐ, ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో భారీగా చేరికలు జరిగాయి కష్టజీవులకు, కార్మిక కర్షకులకు అండగా నిలబడేది ఎర్రజెండా సిపిఐ మాత్రమేనని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం



మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన 30మంది ఏఐటీయూసీ, సీపీఐలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సీపీఐ గ్రామ శాఖ 2వ మహాసభ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ లు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ పార్టీ వంద సంవత్సరాలుగా ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో 10 లక్షలు ఎకరాలు భూములు పేదలకు మంచి, వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు.కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు గ్రామ శాఖ కార్యదర్శిగా ముస్త్యాల సిద్ధులు, సహాయ కార్యదర్శులుగా ఇర్రి బాల్ రెడ్డి, చల్ల నర్సిరెడ్డి, కోశాధికారిగా గట్టు కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా మోకు కనకారెడ్డి, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు నంగి కనకయ్య, నంగి సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న

## ట్రాక్టర్ పట్టివేత....కేసు నమోదు

### - ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్




మనప్రజాప్రతినిధి రాజన్నజిల్లా తేదీ ,12 ,మే :అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నరు ఈరోజు ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు అందజా 2.30 సమయం లో తిప్పాపూర్ గ్రామం శివారు లో గల బిక్క వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని తెలియడం తో అక్కడికి వెళ్ళగానే ట్రాక్టర్ వద్ద నుండి తిప్పాపూర్ గ్రామానికే చెందిన బెజ్జంకి శ్రీహరి పోలీస్ వారిని చూసి అక్కడి నుండి పారిపోగా అక్కడ ఉన్న ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది స్వాధీన పరుచుకున్న వాహనాల వివరాలు ఇసుకతో కూడిన ట్రాక్టర్ ప్రస్తుతం శ్రీహరి పరారీలో ఉన్నాడు. ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించి నాట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది

# అంతారం గ్రామం నుంచి

## ఎంఆర్ పిఎస్ మునిపల్లి మండల కన్వీనర్ గా

## జంగం విజయ్ ప్రసాద్



మన ప్రజా ప్రతినిధి మార్చు 12: మునిపల్లి మండల కన్వీనర్ గా జంగం విజయప్రసాద్ అను నేను నన్ను ఎన్నుకున్నందుకు బుచ్చంద్ర మాదిగ అన్న ఎల్లప్పుడు రుణపడి ఉంటాను నేను మంద కృష్ణ మాదిగ అడుగు జాడలలో నడిచి మన మాదిగ జాతికి మార్గ నిర్దేశం గా ఉండాలని కోరుకుంటున్నాను అందులో మీరందరూ పాలి భాగస్తుస్తు లై నాకు సహకరిస్తారని కోరుకుంటున్నాను నేను ఏళవేళ మన జాతికి అందుబాటులో ఉండి ప్రజలు కష్ట నష్టాలలో వారికి సేవలు అందించాలని అనుకుంటున్నాను సభకు వచ్చిన ప్రతి కార్యకర్తకి పేరుపేరు నా గుర్తుపెట్టుకుని సభ విజయానికి కృషి చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను

# బైరి నాగమణికి

# ఘనంగా సన్మానించిన న్యాయవాదులు




మనప్రజాప్రతినిధి//సిద్దిపేట,మే11:-వెంకటేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా నియమితులైన బైరి నాగమణి ని సన్మానించిన న్యాయవాదులు సిద్దిపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నూతన పాలకమండలిలో డైరెక్టర్ గా నియమించబడిన బైరి నాగమణి గారిని సిద్దిపేట బార్ అసోసియేషన్ సంబంధించిన న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో విశిష్ట సేవలు చేస్తూ పార్టీ అభివృద్ధి కృషి చేస్తున్న వారికి పార్టీ ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారికి తగిన స్థానాన్ని ఇస్తుందని డిసిసి లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ, 38 వార్డు ఇంచార్జ్ బైరి ప్రవీణ్





అన్నారు దానికి నిదర్శనం బైరి నాగమణి గారికి దేవస్థానం డైరెక్టర్ గా నియమించడమే అన్నారు ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ రాజకీయ భవిష్యత్తు మరింత అభివృద్ధి చెందాలని సమాజంలో అత్యున్నత స్థానాలను అధిరోహించాలని కోరుతున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాదులు గుండు నాగరాజు, నేరెళ్ల వెంకటేష్, బాబు, యుగంధర్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి 25 వేల విరాళం ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి: గుండెపురి గ్రామంలో ఈనెల 21 నుండి 23 వరకు జరిగే శ్రీ పార్వతీ సమత రామలింగేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ను ఆహ్వానించగా ఈ మేరకు ఆలయ బ్రహ్మో వత్సవాల కోసం 25 వేల రూపాయల ను విరాళంగా ఆ గ్రామం మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్ నాయక్ బృందానికి అందజేశారు. గుండెపూరి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ శిఖర నవగ్రహ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మేరకు హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రామరాజు శరత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు బాలకృష్ణ, యూత్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, కొమ్ము సోమన్న, పోలేపల్లి సోమయ్య, బొడ్డు నరేష్, గూడూరు నాగయ్య, పాక మల్లేష్, బలిక నగేష్, బలికా సత్తయ్య, నమల రంజిత్, కొమ్ము పరుశురాం, కొమ్ము సురేష్, పాలకుర్తి పవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కట్ట మైసమ్మని దర్శించుకున్న సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



మనప్రజాప్రతినిధి://మేడ్చల్ జిల్లా:మేడ్చల్నియోజకవర్గం షామీర్పేట్ మండలం శామీర్పేట్ లోని ఓం శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మండల మున్సిపల్ అధ్యక్షులు అనుబంధ సంస్థల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీటీసీలు వార్డు సభ్యులు యువజన విభాగం అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నాయకులు



దేవరకొండ//మనప్రజాప్రతినిధి:పిఏ పల్లి మండలం ఘణపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అనంతరం అధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు.ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 3 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు.ఈ కార్యక్రమముల మండలం పార్టీ అధ్యక్షుడు ఎలగురి వల్లపు రెడ్డి,మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నరసింహ,ఎర్ర గిరి,బొడ్డుపల్లి మహేందర్,సుధాకర్ గౌడ్,గొలి గిరి.రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలు,అన్నదాతల అవగాహన




మనప్రజాప్రతినిధి//భూంపల్లి: భూంపల్లి గ్రామంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన అన్నదాతల అవగాహన కార్యక్రమానికి అతిథులు గా రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌ.శ్రీ.బక్కి వెంకటయ్య హాజరు అయ్యారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటయ్య మాట్లాడుతూ.తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలి.అవసరం మేరకు రసాయనాలను వాడి నెల తల్లిని కాపాడాలి.పంట మార్పిడి చేసి సుస్థిర ఆదాయాన్ని పొందాలి.ప్రభుత్వం సూచించిన విత్తనాలు,ఆర్గానిక్ ఎరువులు,ఇతర ఫెర్టీలేజర్స్ వాడాలిచెట్లను పెంచి పర్యావరణ ను పరిరక్షించాలని అని రైతులకు సూచించారుఈ కార్యక్రమం లో చైర్మన్ వెంకటయ్య తో పాటు దుబ్బాక ఏడిఎ ఎల్లయ్య,వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు శ్వేత,రాజా,ఉద్యానవన అధికారి రమేష్,వ్యవసాయ అధికారి సత్యఅన్వేష్,ఏఈఒ రోహిత్,పిఏసిఎస్ చైర్మన్ షేర్ల కైలాసం,అక్బరుపెట-భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి,మాజీ ఎంపీటీసీ ఉమారాణి-బాలగౌడ్,రైతులు,ఇతరులు ఉన్నారు



# శ్రీలత కు వినతి పత్రం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్:ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో మల్కాజ్గిరి సర్కిల్ కు సంబంధించిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని, మల్కాజ్గిరి సర్కిల్ అభివృద్ధి పనుల ప్రతిపాదనలను, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి .ఇందులో ముఖ్యంగా మల్కాజ్గిరి నియోజకవర్గానికి క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించాలని, మోడ్రన్ గ్రేవి యార్డ్ వైకుంఠ దామాలను అభివృద్ధి పరచాలని, మల్కాజ్గిరిలోని జంక్షన్ లను అభివృద్ధి పరచాలని, నేరేడ్మెట్ డివిజన్లోని స్వర్ణాంధ్ర కాలనీ , గోల్ఫ్ ఫ్రైడ్లలో డ్రైనేజ్ అవుట్లెట్ సమస్య, బాక్స్ డ్రైన్ నిర్మాణం , బండ చెరువు నుండి జిటిఎస్ వరకు బాక్స్ డ్రైన్ కొరకు లెవెల్స్ ను అధికారులతో పరిశీలించాలని, సప్తగిరి కాలనీ బస్తీ నుండి డిఫెన్స్ కాలనీ నుండి వచ్చే మురుగునీరు వ్యవస్థను బాగుపరచాలని , క్యాచ్ ఫిట్స్ పై క్యాపులు నిర్మించాలని , నూతన డ్రైనేజ్ లైన్లో ఏర్పాటు చేయాలని సిసి రోడ్లు నిర్మించాలని, మౌలాలి డివిజన్లోని







భరత్ నగర్ నుండి ఏఎస్ రావు నగర్ వరకు ప్రధాన రహదారి రోడ్డు వేయాలని , హనుమాన్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, మోడ్రన్ ఆఫీసర్స్ కాలనీ లో జిమ్ ఏర్పాటు చేయాలని, మల్కాజ్గిరి డివిజన్లోని సర్దార్ పటేల్ నగర్ లో ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి పరచాలని , నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రికల్ బర్నింగ్ ప్లాట్ ఫామ్ ను వాడుకలోకి తీసుకురావాలని, గౌతమ్ నగర్ డివిజన్లో వివిధ కాలనీలో రోడ్లు నిర్మించాలని చిన్మయ మార్గంలో ఆర్సిసి బాక్స్ నిర్మించాలని, రాజ శ్రీనివాస్ నగర్ లో మల్టీపర్పస్ నిర్మించాలని, నీటిపారుదల శాఖ సంబంధించి నియోజకవర్గంలోని నాలాలు చెరువులకు సంబంధించిన విషయాల గురించి చర్చించారు.అనంతరం జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్ సానుకూలంగా స్పందించారు.ఈ యొక్క కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, సిటీ ప్లానర్ శ్రీనివాస్, , డి.ఈ. పద్మలత ఆర్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసన్న, సీనియర్ ఎంటమాలజీ దుర్గాప్రసాద్ వెటర్నరీ సద్గుణ, ఇరిగేషన్ ఏఈ సుధీర్, గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జికె హనుమంతరావు, రాము యాదవ్,శివకుమార్ , ప్రభాకర్ గౌడ్,వంశీ , రాజశేఖర్ రెడ్డి , రాజు ,కార్తీక్ , కాలనీవాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్:హసన్ పర్తి నల్ల గుట్ట ఎదురుగా మహాలక్ష్మి బ్లాంకెట్ హల్ లో మన కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం నిర్వహించారు,తలసేమియా వ్యాధి తో భాధపడుతున్న అభం, శుభం తెలియని పసి పిల్లలు చాలా మంది ఉన్నారు. పిల్లలకు ప్రతి రోజు రక్తం అందకపోతే మరణిస్తారు. దీనికి మానవత్వంతో మన కిట్స్ వాకర్స్ దృష్టికీ వచ్చినందున వెంటనే స్పందించి రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ పావుశెట్టి శ్రీధర్, కవిత గూడూరు లక్ష్మీనారాయణ మాజీ అధ్యక్షులు పుల్ల దుర్గారామ్, ముఖ్య సలహాదారులు బోడ యుగంధర్, దూబల భాస్కర్ గంగినేని రవి కుమార్, వల్లాల శ్రీకాంత్, కనపర్తి రమేష్, వేల్పుల తిరుపతి, వేల్పుల సాయి, ధోనపాటి చంద్రకర్ రెడ్డి, ఎర్ర అశోక్, వీసం అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బిసి , ఓ.బిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం...




సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 12:స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి బిసి మరియు ఓ.బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీలో సింగరేణి బీసీ , ఓ బిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీసీ , ఓ బీసీ అసోసియేషన్ నాయకులు ప్రెసిడెంట్ నాగేశ్వరరావు , వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ , నరేందర్ , శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ప్రెసిడెంట్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణిలో బీసీ , ఓబీసీ ఉద్యోగుల సంక్షేమం మరియు ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్ పాలసీలు , రోల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి వివరించారు. సింగరేణిలో బీసీ , ఓ బీసీ చీఫ్ లైసెన్ ఆఫీసర్ , సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో లైసెన్ ఆఫీసర్లను నియమించారు అని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో అధికారికంగా అన్ని మైన్స్ , డిపార్ట్మెంట్లలో మహాత్మ జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు నిర్వహించుటకు సహకరించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ , డైరెక్టర్లకు , అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో సింగరేణిలో బీసీ , ఓ బీసీ అసోసియేషన్ బలోపేతానికి ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఉండి కృషి చేయాలని కోరారు. సింగరేణిలో బీసీ , ఓ బీసీ ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి బీసీ , ఓ బీసీ అసోసియేషన్ ఎల్లప్పుడు ఉద్యోగుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. అనంతరం సత్తుపల్లి బీసీ , ఓ బిసి ఉద్యోగులు ప్రెసిడెంట్ నాగేశ్వరరావు ను ఘనంగా పూలమాలలు , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , సత్తుపల్లి డిస్పెన్సరీ ఉద్యోగులు పాల్గొన్నారు.



మన ప్రజాప్రతినిధి దినపత్రిక

మంగళవారం,మే 13 2025



# ఘన నివాళి అర్పించిన కేటీఆర్




మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్: ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ,సంఘ సేవకుడు ,నిగర్వి ,విలువలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుడు దివంగత బండారి రాజిరెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దయాకర్ రావు , వేముల ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే కె.పి వివేక నంద గౌడ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాశోజు శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి , మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తుల ఉమ ,గెల్లు శ్రీనివాస్ యాదవ్, చిరుమల్ల రాకేష్ , గజ్జెల నాగేష్, వాసుదేవా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన స్థలాన్ని పరిశీలించన బక్కి వెంకటయ్య




మనప్రజాప్రతినిధి//అక్బరుపేట-భూంపల్లి : అక్బరుపేట-భూంపల్లి మండలం పోతారెడ్డి గ్రామానికి చెందిన బ్యాగరి చంద్రవ్వ,గోప దేవవ్వ అనే ఇద్దరు మహిళలు ఉపాధి హామీ పనికి వెళ్తుండగా కారు అతివేగంగా వచ్చి బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఘటన స్థలాన్ని పరిశీలించి వారిద్దరి మరణాల పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెందారుఅనంతరం వెంకటయ్య జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్,డిఆర్డిఓ అధికారులతో మాట్లాడి మృతులు ఇద్దరికీ ఉపాధి హామీకి సంబంధిత ఆర్థిక సహాయాన్ని క్లేమ్ చేయించాలని ఆదేశించారు.అలాగే ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి వారిద్దరికీ ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరారు.అలాగే ఈ జాతీయ రహదారి లో గల స్పీడ్ లిమిట్ బోర్డులను సవరించాలని,మరియు రోడ్డు పనులను సరిచేయాలని అధికారులకు సూచిస్తానని హామీ ఇచ్చారు లిబిఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్యతో పాటు జిల్లా ఆర్డీవో సదానందం,డిఆర్డిఓ అధికారి,మండల ఎంపీడీవో,దుబ్బాక ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి-కృష్ణ,పిఎసిఎస్ చైర్మన్ కైలాసం,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జీడిపల్లి రవి, ఇతర గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఉప సర్పంచులు,గ్రామస్తులు,ఇతరులు ఉన్నారు



# విగ్రహావిష్కరణ చేసి ప్రత్యేక పూజలు చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//తొగుట:తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామంలో అన్నమాచార్య జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డితొగుట మండలం వెంకట్రావుపేట గ్రామంలో స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి టిటిడి మెంబర్ గా ఉన్నప్పుడు దళిత గోవిందం దేవాలయాన్ని ఏర్పాటు చేసి అన్నమాచార్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది..అన్నమాచార్య జయంతి పురస్కరించుకొని ఈరోజు విగ్రహావిష్కరణ చేసి ప్రత్యేక పూజలు చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి. ఉపాధ్యక్షులు అనిల్. తాజా మాజీ ఎంపీపీలు గాంధారి నరేందర్ రెడ్డి. రవీందర్. నర్సింలు గౌడ్.మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాగాల కొండల్ రెడ్డి. ఎన్నం భూపాల్ రెడ్డి. బుస నిరంజన్ రెడ్డి. దేవునూరి పోచయ్య. పంది రాజు. బేజనమైన రాములు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఒలపు నారాయణ. ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది





# బహిరంగ సభను జయప్రదం




నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:కామ్రేడ్ జన్ను భాయ్ విగ్రహ ఆవిష్కరణ,బహిరంగ సభను జయప్రదం చేయండి వాసా పల్లయ్య సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి. మే 21వ తేదీన సూర్యాపేటలో అమరుడు కామ్రేడ్ జన్ను బాయ్ నాలుగో వర్ధంతి సందర్భంగా జరిగే విగ్రహా ఆవిష్కరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాసా పల్లయ్య ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈరోజు నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జన్ను బాయ్ వర్ధంతికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య మాట్లాడుతూ కామ్రేడ్ జాను బాయ్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విప్లవోద్యమ నిర్మాణానికి తీవ్రంగా కృషి చేసి, నాలుగు సంవత్సరాల క్రితం కరోనా మహమ్మారితో అమరుడైనడని, ఆయన ఆశయాలు అలాగే మిగిలిపోయాయని, ఆ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కదలాలని విజ్ఞప్తి చేసినారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కామ్రేడ్ జన్ను బాయ్ ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, టియుసిఐ నాయకులు రజాక్, పిఓడబ్ల్యు డివిజన్ అధ్యక్షులు లక్ష్మి, కార్యదర్శి పావని, ఫాతిమా, నాగేంద్ర,సత్యక్క,లక్ష్మమ్మ, అలివేలు, మరియమ్మ, సుజాత, సైదులు,రాములు,దేవయ్య,షకీర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో వజ్రేష్ యాదవ్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్: మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో వెంకటాపురంలో నెలకొన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ,అర్చకులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ మేరకు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ స్వామివారి కృప నియోజకవర్గం అందరిపై ఉండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరారు.





# సాగంటి మంజులకు "కళా కిరీటి అవార్డ్"

మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :ఆదివారం ఏలూరు ఆంధ్రప్రదేశ్ లో హనుమకొండ గోపాలపురం కి చెందిన ఆర్టిస్ట్, లెక్చరర్, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు మంజులకు "కళా కిరీటి" అవార్డ్ అందజేయడం జరిగింది. ఆదివారం ఏలూరులో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యం లో 48 గంటల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో తెలుగు భాషకు, కళలకు సేవ చేస్తున్న కవులను, రచయితలను, కళాకారులను గుర్తించి, వారికి ఈ అవార్డ్ అందించడం జరిగింది. ఇందులో 400 పైగా కవులు కళాకారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ఈ అవార్డ్స్ అందజేశారు.



# పర్యావరణ పరిరక్షణకు గత 30 సం..ల కృషి




మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :పర్యావరణ సంరక్షణ గతి విధి ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ అనే(పి ఎస్ ఆర్ గ్లోబల్) సంస్థ వారు పర్యావరణ అవగాహన పై ఏప్రిల్ 22 – 2025 ప్రపంచ ధరిత్రీ దినోత్సవం రోజు సోల్ అండ్ ఎన్విరాన్మెంట్ పై జరిగిన జాతీయ స్థాయి వెబ్ సెమినార్ లో 8 మంది ప్రొఫెసర్స్ మరియు ఐఏఎస్ ఆఫీసర్ పాల్గొన్న వెబి సెమినార్లో 66 వ డివిజన్ కేంద్రం లోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ పర్యావరణం పై ప్రసంగించడం జరిగింది. అందుకుగాను పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పర్యావరణ ప్రేమికుడు హనుమకొండ డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ వై వి గణేష్ చేతుల మీదుగా తేదీ 12 మే 2025 న హనుమకొండ కలెక్టరేట్ లో స్వీకరించడం జరిగినది ఈ సందర్భంగా ఆకుతోట శాంతారామ్ కర్ణ నీ డిఆర్ఓ అభినందిస్తూ ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక వాతావరణ సమస్యలకు పరిష్కారం పర్యావరణాన్ని కాపాడుకోవడమని అందుకు మీరు చేస్తున్న కృషికి ఈ పర్యావరణ అవార్డు దర్పణం అని పేర్కొన్నారు. ఆకుతోట శాంతరాం కర్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటడం సంరక్షించడం మట్టి వినాయక విగ్రహాల తయారీ ఇతర కార్యక్రమాల ద్వారా చేస్తున్న కృషికి వ్యక్తిగతంగా సుమారు 50 అవార్డులు వచ్చాయని ఈ అవార్డు మరింత స్ఫూర్తి దాయకంగా పర్యావరణ కార్యక్రమాలను నిర్వహణకు తోడ్పడుతుందని మా సుజాత విద్యా నికేతన్ పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు గాను పాఠశాలకు సుమారు 60 వేల అవార్డులు/ బహుమతులు రావడం జరిగినదని ఇద్దరు రాష్ట్రపతులు ఇద్దరు గవర్నర్లు ఐదుగురు కేంద్ర మంత్రులు ఒక్క ముఖ్యమంత్రులు రాష్ట్ర మంత్రులు అధికారులు స్వచ్ఛంద సంస్థల నుండి అవార్డులు స్వీకరించినామని తెలిపినారు ఇకముందు కూడా పర్యావరణ పరిరక్షణకు మా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేస్తామని తెలిపినారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆకుతోట శాంతారామ్ కర్ణని సత్కరించడం జరిగినది.

# అన్నమయ్య జయంతి




నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్లలో వేసవి శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థుల కోసం ప్రముఖ తెలుగు పదకవితా పితామహుడు అన్నమయ్య జయంతిని మరియు బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, జోన్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, అన్నమయ్య సంకీర్తనలు సామాన్యుల మనసుకు హత్తుకునేలా ఉండే వినూత్నత కలిగి ఉండటం విశేషం అన్నారు. ఆయన రాసిన సుమారు 32,000 సంకీర్తనలు ప్రజలలో సమానత్వ భావనను, సమాజ మార్పును ప్రేరేపించాయన్నారు. అలాగే బుద్ధుని ఆదర్శాలను అనుసరించి, సహనంతో జీవితాన్ని గడిపితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. అదేవిధంగా సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు గుండా సత్యనారాయణ, సూరిబాబు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, లాయర్ విశ్వనాథం, తక్కెళ్ళపల్లి నాగార్జున ఉపాధ్యాయులు యాదగిరి, నగేష్, నాగమణి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ డిఎం అండ్ హెచ్ ఓకు
# సమ్మె నోటీస్



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిూస్ ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం వరంగల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.. బి. సాంబశివరావుకు సమ్మె నోటీస్ ఇచ్చిన ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామ రాజేష్ ఖన్నా. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... మే 20 న ఇందిరా పార్క్ వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధనకై నిర్వహించే ఇందిరా పార్క్ మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పిలుపునిచ్చారు. 78 క్యాడర్స్ లో పనిచేస్తున్న సుమారు 17541 ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్, 510 జీవోలో మిస్సయిన ఉద్యోగులందరికీ కొత్త జీవో విడుదల చేసి వేతన సవరణ చేయాలని, రెండవ ఏ ఎన్ ఎం లు మరియు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏ ఎన్ ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలని , (అబ్బా) ఆధార్ బేస్డ్ అటెండెన్స్ రద్దు చేయాలని, నాలుగవ తరగతి సిబ్బందికి కనీస వేతనం 26,000/- వెంటనే ప్రకటించాలని, ఆయుష్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, బస్తీ దావఖాన ఉద్యోగులకు వైద్యాధికారి నర్సింగ్ ఆఫీసర్లకు మరియు సపోర్టింగ్ స్టాఫ్ రెండు నెలల 2025 వేతనాలు అనగా (మార్చి మరియు ఏప్రిల్ ) వెంటనే చెల్లించాలని మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా ఎగ్జామ్స్ రాసిన అభ్యర్థుల మార్కులు విడుదల చేసి ప్రొవైజనల్ లిస్ట్ వెంటనే విడుదల చేయాలని, వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగులకు సంబంధించిన జాబ్స్ నోటిఫికేషన్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.మోహన్ సింగ్, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామ రాజేష్ ఖన్నా , ఏఐటియుసి వరంగల్ జిల్లా సహాయ కార్యాధర్శి తాల్లపెల్లి జాన్ పాల్, కార్యవర్గ సభ్యులు జన్ను రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష
# ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు వచ్చే వర్షాకాలం నాటికి చెరువులు, కుంటలు, కెనాల్ లు పరిరక్షణ కోసం అలాగే వర్షా కాలంలో కురిసే నీటిని చెరువులు కుంటలు నింపుకొని వాటి సంరక్షణ మరియు రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. నాయకులు తమ మండల, గ్రామాల్లో చెరువులు, కుంటలు, కాలువల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారి ముందే విషయాలను ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతు వర్ధన్నపేట నియోజక వర్గ పరిధిలో చెరువులు, కుంటలు, కెనాన్లు పరిరక్షణ కోసం అధికారులు బాధ్యతగా తీసుకొని తగు చర్యలు తీసుకొని వర్షాకాలం నాటికి రైతులకు ఏ సమస్య లేకుండా చూడాలని అలాగే ఎవరైనా కాలువలను తూములను విధ్వంసం మరియు కబ్జాలకు గురి కాకుండ చూడాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అలాగే మున్సిపల్ పరిధిలో ఉన్న నాళాలను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అక్రమాలు పాల్పడుతున్నారని వాటిని పరిరక్షించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే నాగరాజు. అలాగే ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ పెండింగ్ సమస్య ఉన్న తమ దృష్టి తీసుకొనివస్తే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి చర్చించి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అధికారులు ఎవరూ అలసత్వం వహించకుండా పనులు చేయించి రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, డిఈలు, ఏఈలతో పాటు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్:హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంప్రజల నుంచి స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ప్రజలు అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పై వినతులను అందించేందుకు వచ్చిన ప్రజలు కలెక్టర్ కు విన్నవించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 95 వినతులను ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గాయుపడ్డ వ్యక్తిని గుర్తించండి



మనప్రజ ప్రతినిధి//సిద్దిపేట జిల్లా :ఆర్టీసీ బస్సు ఢీకొని తీవ్ర గాయాలతో అపస్మారక చితికి చేరుకున్న వ్యక్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. టూ టౌన్ పరిధిలోని రంగీలా చౌరస్తా వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని మంథని డిపోకు చెందిన బస్సు ఢీ కొట్టింది. ఈ క్రమంలో తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. 8712667451 నెంబర్కు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# వేయిస్తంభాల దేవాలయంలో పకడ్బందీగా ఏర్పాట్లు

మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :ఈ నెల 14న గ్రేటర్ వరంగల్ కు విదేశీ సుందరీమణుల రాకవేయి స్తంబాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న సుందరీమణులు వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లువేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షో బోట్, వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సూచనలు చేసిన కలెక్టర్లు, పోలీస్ కమిషనర్ హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14 వ తేదీన (బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో





సుందరీమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుందరి మణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హెూటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హెూటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు వెళతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అది

అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14వ తేదీన హనుమకొండ లోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన

# పదవి బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా: –పోలీస్ కమిషనర్ అనురాధ ,–హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా సదానందం జిల్లా పరిధిలోని హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా యస్. సదానందం పదవి బాధ్యతలు చేపట్టారు. సోమవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధని కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించి హుస్నాబాద్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట





వేయాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.– ఎసిపి వ్యక్తిగత వివరాలు –1996 బ్యాచ్, ఎస్ఐగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనిచేయడం జరిగింది. –సీఐగా వరంగల్ పిటిసి, ఉట్నూర్, అదిలాబాద్ జిల్లాలో పనిచేయడం జరిగింది. –ఏసీపీగా ప్రమోషన్ పొంది కరీంనగర్ ఇంటలిజెన్స్ లో రెండు సంవత్సరాలు పూర్తిచేసుకుని, హుస్నాబాద్ ఏసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించారు

# నాంచారమ్మ ఉత్సవాలకు బయలుదేరిన ఏకలవ్యులు

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట, మే 12:భూదాన్పోచన్ పల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో జరగనున్న ఏకలవ్యుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీశ్రీశ్రీ ఎరుకల నాంచారమ్మ అమ్మ వారి ఉత్సవాలకు సోమవారం సిద్దిపేట జిల్లా నుంచి కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏకలవ్యులు




బయలుదేరారు.అమ్మవారి వివాహ ఉత్సవాల్లో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ దుర్గయ్య ఏకలవ్య సంఘము ప్రతినిధులు అశోక్, రాజు, యాదగిరి, రవీందర్, కనకయ్య, యాదగిరి, తిరుపతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# రాయికోడ్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మనప్రజాప్రతినిధి//రాయికోడ్: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాయికోడ్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996–97 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నల్లంపల్లి గ్రామ చౌరస్తాలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం ఘనంగా







నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏయే వృత్తులలో స్థిరపడ్డారు, తమ జీవితాల్లో సాధించిన విజయాలను గురించి వేదికపై పంచుకున్నారు. సమ్మేళనానికి హాజరైన గురువులు ప్రభాకర్, జీన్ రాజ్, సంగమేశ్వర్, క్రిష్ణయ్య, శ్రీనివాస్ పాదాలకు నమస్కరించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికాలను అందజేశారు. అనంతరం గరువులతో కలిసి పూర్వ విద్యార్థులు సంపక్తి భోజనాలు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో పూర్వ విద్యార్థులు ప్రభాకర్ గౌడ్, నర్సింహా గౌడ్, స్వప్న, జ్యోతి, శైలజ, గాయత్రి, జగదాంబ, శ్రీశైలం, శ్రీనివాస్, నాగేష్,ఆంజనేయులు, శేఖర్, ధన్ రాజ్, రాజ్ కుమార్, సందీప్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా రేషన్ బియ్యం దందా



మనప్రజాప్రతనిధి/ఏర్పేడు:స్మగ్లర్లకు అడ్డ ఏర్పేడు గడ్డ పుష్ప సినిమాను తలపించేలా ఏర్పేడు మండలంలో స్మగ్లర్ల తీరు ఏర్పేడు కార్మికుల న్యూస్ మే 12 మండలంలో పట్టపగలే జోరుగా సాగుతున్న రేషన్ బియ్యం రవాణాసమాచారం తెలిపినప్పటికీ చోద్యం చూస్తున్న అధికారులు మండలంలో ఇది ఒకటే కాదండోయ్ ఏర్పేడు మండలంలో పలు గ్రామాలలో మట్టి ఇసుక నాటు సారాయి అనధికారంగా బెల్టు షాపులు రేషన్ బియ్యం ఇలా రకరకాలుగా స్మగ్లింగ్ జరుగుతుంది ఇలా దర్జాగా జరగాలంటే శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఏర్పేడు మండలం కే సాధ్యం ఏదైనా సమాచారం తెలుపుటకు అధికారులకు ఫోన్లు చేసినప్పటికీ ఏ అధికారి సమాధానమివ్వరు స్మగ్లర్లతో గ్రామస్తులే పోలీసులకు సమాచారం తెలుపుతాము ఇలా అనధికారంగా స్మగ్లింగ్ పాల్పడితే తప్పు అని చెబుతున్నప్పటికీ మీరు ఎవరికి చెబుతారో చెప్పుకోండి మాకేం భయం లేదు మేము నెలకు సంబంధించిన అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నాము మమ్మల్ని ఎవరు ఏమి చేయరు అని చెబుతున్నారు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే అండగా నిలబడితే సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడ

# ఏసీబీకి చిక్కిన సూర్యాపేట డిఎస్పీ, పట్టణ సీఐ

సూర్యాపేట మే 12 (మనప్రజాప్రతినిధి):కేసులో రిమాండ్ చేయకుండా ఉండడానికి 25 లక్షల రూపాయలు డిమాండ్ 16 లక్షలకు కుదిరిన డీల్మెడికల్ కేసుకు సంబంధించి 25 లక్షల రూపాయలు లంచంగా డిమాండ్ చేసి 16 లక్షలకు డీల్ కుదుర్చుకున్న కేసులో సూర్యాపేట డిఎస్పీ కే.పార్థసారథి, పట్టణ సీఐ పి. వీరరాఘవులను సోమవారం సాయంత్రం ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. ఏసీబీ హైదరాబాద్ రేంజ్ ఏఎస్పి కమలాకర్ రెడ్డి, ఏసిపి జగదీష్ చందర్, ఏసీబీ నల్గొండ యూనిట్ అధికారులు సంయుక్తంగా సోమవారం సాయంత్రం సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం డిఎస్పీ కార్యాలయం వద్ద ఏసీబీ అధికారులు విలేకరులకు విషయాలను వివరించారు. సూర్యాపేట పట్టణ పరిధిలో క్రైమ్ నెంబర్ 166/2005 కేసు కు సంబంధించి స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. ఈ కేసులో ఫిర్యాదు దారుని అరెస్టు చేయకుండా, రిమాండ్ చేయకుండా